జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 18 | మార్చి | 2025 ◆ పేజీలు : 7

## బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా బైరెడ్డి



**కొత్తగూడెం, మార్చి 17,(ప్రజాజ్యోతి):** తెలంగాణ బీజేపీ కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలోని మరో ఎనిమిది జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించింది. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆ పార్టీ నియమించింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం బీజేపి పార్టీ స్టేట్ ఎలక్షన్ కో–రిటర్నింగ్ ఆఫీసర్ గీతా మూర్తి జాబితా విడుదల చేశారు. అయితే రాష్ట్ర స్థాయిలో బిజెపి నాయకులతో బలమైన పరిచయాలు ఉండటం వల్లే ప్రభాకర్ రెడ్డి కి ఈ పదవి దక్కినట్టు తెలుస్తోంది. ఎన్నో ఏళ్ల నుండి భద్రాద్రి జిల్లాలో బిజెపి పార్టీ తరఫున ఈయన కీలకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో కూడా ఉమ్మడి జిల్లాకు ఓసారి, జిల్లాల పునర్విభజన తర్వాత భద్రాద్రి జిల్లాకు కూడా మరోసారి ఈయన అధ్యక్ష

మిగతా 2 లో...

- పది పరీక్షలు రాసిన విద్యార్థులు వేటలో కార్పొరేట్ కళాశాలలు
- అప్పుడే మొదలైన ఇంటర్ అడ్మిషన్లు
- విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం
- రంగంలోకి లెక్చరర్లు, పిఆర్వో లు
- పాఠశాలల నిర్వాహకులకు తాయిలాలిచ్చి డేటా సేకరణ..?

2 లో..

# కార్పొరేట్ వల!



ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలకు ఉన్నత భవిష్యత్తు అందించేందుకు తపన పడుతుంటారు. ఎంత కష్టమైనా, ఖర్చయినా నాణ్యమైన విద్యను అందించాలని కోరుకుంటారు. దీంతో వారి ఆరాటాన్ని కార్పొరేట్ కళాశాలలు సొమ్ము చేసుకుంటున్నాయి. మా కళాశాలలలో చేర్పిస్తే మీ పిల్లల ఇలా... అలా... అవుతారని మభ్యపెడుతున్నారు.

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి



# వడదెబ్బతో... జర జాగ్రత్త

- భద్రాద్రి లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ప్రజలను అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్య ఆరోగ్య శాఖ



3 లో..

## అధికారులు గిరిజనులపై
# సేవా దృక్పథంతో ఉన్నారు

- ఆదివాసి కుటుంబల సంక్షేమానికి ఎస్టీ కమిషన్ కోర్టు లాంటిది
- ఐటీడీఏ ద్వారా ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం కొండరెడ్డులకు అందేలా చూస్తాం
- జాటోత్ హుస్సేన్ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు.



2 లో...

## అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉంది

- రాబిన్ హుడ్ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుంది
- మైత్రి మూవీస్ అధినేత రవి, డైరెక్టర్ వెంకీ కుడుముల
- గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకున్న హీరో నితిన్, నిర్మాత రవి, డైరెక్టర్ వెంకీ కుడుముల.




**అశ్వారావుపేట, మార్చి 17, ప్రజాజ్యోతి:** దట్టమైన అటవీ ప్రాంతంలో కొలువు తీరి ఉన్న ఎంతో మహిమాన్వితమైన గుబ్బల మంగమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మైత్రి మూవీస్ అధినేత రవి, డైరెక్టర్ వెంకీ కుడుముల అన్నారు. సోమవారం రాబిన్ హుడ్ సినిమా టీం సభ్యులు హీరో నితిన్, నిర్మాత ,మైత్రి మూవీస్ అధినేత రవి, డైరెక్టర్ వెంకీ కుడుముల గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్మాత రవి, డైరెక్టర్ వెంకీ కుడుముల పాత్రికేయులతో మాట్లాడుతూ రాబిన్ హుడ్ సినిమా ఈనెల 19న టీజర్, అలానే 28వ తేదీన ప్రపంచవ్యాప్తంగా సినిమాను విడుదల చేస్తున్నామన్నారు. మా సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని ,సూపర్ హిట్ అవుతుందన్నారు. మా మైత్రి మూవీస్ సంస్థలో ప్రేక్షకుల

మిగతా 2 లో...

## బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా బైరెడ్డి

(మొదటి పేజీ తరువాయి...)

పదవిని చేపట్టారు. ఈసారి తిరిగి ఎన్నిక కావడంతో మూడవసారి ఈ బాధ్యత స్వీకరించబోతున్నారు. వాస్తవానికి బిజెపి పార్టీ బైలా ప్రకారం ఒక అభ్యర్థికి రెండుసార్లకు మించి అధ్యక్ష పదవికి ఎంపిక చేయకూడదు. కానీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మాత్రం ఇవేమీ అడ్డంకులు కావంటూ మూడోసారి ఎన్నికయ్యారు. ఈ రేసులో సీతారాం నాయక్, శ్యాంసుందర్, బాలరాజు లాంటి నవ నాయకులు ఉన్నప్పటికీ రాష్ట్ర అధిష్టానం మాత్రం బైరెడ్డికే ఈ అవకాశాన్ని కల్పించింది.

## అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉంది



(మొదటి పేజీ తరువాయి...)


అభిప్రాయాలకు అనుగుణంగా మంచి సినిమాలను తీస్తున్నామని ప్రేక్షకులు కూడా మా సినిమాలను అదే రీతిలో ఆదరిస్తున్నారన్నారు. డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ తన గత చిత్రాలలో ఉన్నట్లుగానే ఈ చిత్రంలోని ఒక మంచి మెసేజ్ ఉంటుందని అది ప్రేక్షకులకు తప్పక నచ్చుతుందన్నారు. ప్రేక్షకుల ఆశీర్వాదంతోనే ఇంత మంచి చిత్రం తీస్తున్నామని బడ్జెట్ కు వెనకాడకుండా క్వాలిటీ చిత్రాన్ని అందించేందుకు కృషి చేసిన నిర్మాతలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. సినిమా విడుదల తర్వాత త్వరలోనే మెగాస్టార్ చిరంజీవిని కలుస్తానని ఆయనతో సినిమా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాబిన్ హుడ్ సినిమా టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రుల భూములకే సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు



**ఇల్లందు, మార్చి 17, ప్రజాజ్యోతి:** సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు మంత్రుల భూములకా లేక జిల్లా ప్రాంత ప్రజల సాగు భూములకా అని ఆదివాసీ సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఈసాల సురేష్ విమర్శించారు. సోమవారం స్థానిక గోవింద్ సెంటర్ లో జరిగిన ఆ సంఘ సమావేశం ఆయన మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వలన పినపాక, కొత్తగూడెం, ఇల్లందు, భద్రాచలం నియోజకవర్గ ప్రజలకు నీళ్లు వచ్చి, మా ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తాయని ఎంతో ఆశ పడ్డారన్నారు. కానీ మా ఆశలన్నీ అడియాశలు చేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాల మంత్రివర్గం ఖమ్మం జిల్లా మైదాన ప్రాంతం, నల్గొండ జిల్లాలకు నీళ్లను చేర్చి ఆ జిల్లాల కింద ఉన్న ఆంధ్ర ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని చూడడం, ఇది తమ ఆదివాసి ఎమ్మెల్యేల చేతగాని తనానికి నిదర్శనమని ఆరోపించారు. ఈ ప్రాంత నీళ్లు, నిధులు, నియామకాలను ఆదివాసీలకు వర్తించే విధంగా పాటుపడాల్సిన ఎమ్మెల్యేలు ఏమి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు మరలా ప్రజల దగ్గరకు ఓట్ల కోసం ఏ విధంగా వస్తారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. మన జిల్లా రైతులందరి పొలాలకు నీళ్లు వచ్చే వరకు, ఆదివాసి సంక్షేమ పరిషత్ దశలవారీగా కలెక్టర్ ఆఫీస్, ఐటిడిఎ ఆఫీస్, ఆదివాసి ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాలను ముట్టడిచేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వాగబోయిన చంద్రయ్య దొర, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పూనెం శివరాం, ఖమ్మం జిల్లా కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసాల రామచంద్రు, ఇల్లందు మండల అధ్యక్ష, కార్యదర్శులు చీమల వెంకటేశ్వర్లు, కోరస కోటయ్య, పోదెం కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ వల!




**ఇల్లందు, మార్చి 17, ప్రజాజ్యోతి :** ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలకు ఉన్నత భవిష్యత్తు అందించేందుకు తపన పడుతుంటారు. ఎంత కష్టమైనా, ఖర్చయినా నాణ్యమైన విద్యను అందించాలని కోరుకుంటారు. దీంతో వారి ఆరాటాన్ని కార్పొరేట్ కళాశాలలు సొమ్ము చేసుకుంటున్నాయి. మా కళాశాలలలో చేర్పిస్తే మీ పిల్లలు ఇలా... అలా... అవుతారని మభ్యపెడుతున్నారు. ఇప్పుడే అడ్మిషన్ తీసుకుంటే ఇంత శాతం ఫీజు తగ్గుతుందని ప్యాకేజీల పేరిట కోర్సుకో రేటు కడుతూ ఇంటివద్దనే అడ్మిషన్లు తీసుకుంటున్నారు. విద్యార్థులకు ఇష్టమైన కోర్సు కాకుండా వారు చెప్పిన కోర్సులోనే జాయిన్ చేసి వారి భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాకముందే లెక్చరర్లు, పిఆర్వో లు ఊర్లల్లో వాలిపోతున్నారు.

### డబ్బులిచ్చి డేటా సేకరణ

కార్పొరేట్ కళాశాలలు ఏజెంట్లకు కమిషన్లు, వేతనాలు చెల్లిస్తుండడంతో వారు విద్యార్థులను చేర్పించేందుకు కసరత్తు మొదలుపెట్టారు. ఎవరైనా తల్లిదండ్రులు ఫలితాలు రాకముందే ఎలా చేర్పించాలంటూ ప్రశ్నిస్తే మీ పిల్లలు బాగానే చదువుతారని మాకు సమాచారం ఉందని తప్పకుండా పాస్ అవుతారని చెప్పడం విశేషం. అవసరమైతే పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల నుండి తల్లిదండ్రులతో మాట్లాడించడం జరుగుతుంది. ఒకవేళ పాస్ కాకపోతే చెల్లించిన డబ్బులు తిరిగి ఇస్తామంటూ హామీలిస్తున్నారు. అంతేకాకుండా ఎవరైనా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ఆయా కళాశాలల్లో చేర్పిస్తే ఫీజులో నుంచి 10 నుండి 15 శాతం వరకు కమిషన్ రూపొందిస్తున్నట్లు సమాచారం. పాఠశాలలలో విద్యనభ్యసించిన పది పరీక్షలు రాసిన విద్యార్థులకు సంబంధించిన డేటాను సైతం డబ్బులిచ్చి తీసుకోవడం జరుగుతుందని తెలుస్తుంది. విద్యార్థుల తల్లిదండ్రులకు పిఆర్వో, లెక్చరర్లు, కార్పొరేట్ కళాశాలల కార్యాలయం నుంచి ఫోన్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం.

### అప్రమత్తతే ముఖ్యం

తల్లిదండ్రులు తొందరపడి కార్పొరేట్ కళాశాలల మాయమాటలు నమ్మి పిల్లల బంగారు భవిష్యత్తును నాశనం చేయవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకసారి కళాశాలలో చేరితే తరువాత ఎవరు పట్టించుకోరని పేర్కొంటున్నారు. ముందుగా విద్యార్థులు అభిప్రాయం, సదరు కళాశాలలో విద్య నాణ్యత, బోధన చేస్తున్న వారి అనుభవం అంశాలను కళాశాలకు చెందిన సీనియర్ విద్యార్థులను తెలుసుకున్న తర్వాత ఆలోచించి అడ్మిషన్ కు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

### కార్పొరేట్ కళాశాలల ఆధారాలను కట్టడి చేయాలి

**చాందావత్ రమేష్ బాబు టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు**

కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాల అసత్య ప్రచారం, ఆగడాలను కట్టడి చేయాల్సిన బాధ్యత జిల్లా ఇంటర్ బోర్డు అధికారులదే. అక్రమ అడ్మిషన్ల దందాపై భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించి పోరాటం చేస్తాం. విద్యార్థుల తల్లిదండ్రులను అడ్మిషన్ల కోసం ఇబ్బందులకు గురి చేయవద్దు. అలా విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

## అధికారులు గిరిజనులపై సేవా దృక్పథంతో ఉన్నారు





**ములకలపల్లి, మార్చి 17, ప్రజా జ్యోతి:** అధికారులు గిరిజనులపై సేవా దృక్పథంతో ఉన్నారని మీ సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునే దిశగా అడుగులు వేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. సోమవారం ములకలపల్లి మండలంలోని చంద్రుకుంట గ్రామంలో గిరిజన రైతులు పోడు పట్టా భూముల్లో వేయించుకున్న బోర్లను ప్రారంభించారు. అనంతరం ఆదివాసి రైతులకు పోడు పట్టాల కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసి గిరిజనుల కుటుంబాల సంక్షేమానికి, వారి సమస్యలు పరిష్కరించిన వారికి ఎస్టీ కమిషన్ ఆఫ్ కోర్టు లాంటిదన్నారు. ఏ సమస్య వచ్చినా లిఖితపూర్వకంగా తెలిపితే తప్పనిసరిగా పరిష్కరిస్తానన్నారు. కొండరెడ్ల గిరిజనులకు ప్రవేశపెట్టే ఏ సంక్షేమ పథకమైన 100% సబ్సిడీతో లభిస్తుందని, వాటిలో ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా పరిధిలో ఉన్నవి జిల్లా కలెక్టర్ పరిష్కరిస్తారని ఐటీడీఏ పరిధిలో ఉంటే ప్రాజెక్ట్ అధికారి పరిష్కరిస్తారని మిగతావి నా దృష్టికి తీసుకొస్తే తప్పనిసరిగా ఆ సమస్య పరిష్కరించి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందేలా చూస్తారని హామీ ఇచ్చారు వ్యవసాయ అధికారులు గిరిజన రైతులకు అవగాహన కల్పించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పండే పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం ఉన్న పోడు మినహాయించి కొత్తగా ఎవరు పోడు కొట్టకుండా ఉన్న వాటినే సాగు చేసుకునేలా చూసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ మాట్లాడుతూ అడవి భూములకు సంబంధించి కోడి పట్టాలు 70 శాతం పెండింగ్లో ఉన్నాయని వాటిని డీఎల్సీ సమావేశం ద్వారా పరిష్కారం కోడి పట్టాలు గిరిజనులకు అందేలా చూస్తామన్నారు. ఎవరు అధికారులు చుట్టు తిరవలసిన పనిలేద ని గ్రామ వారీగా ఒక జాబితా తయారుచేసి అందరికీ కోడి పట్టాలు అందిస్తామని ప్రతి గిరిజన బిడ్డ కాతల కాలం నాటి సంస్కృతి సాంప్రదాయాలు మరవకూడదన్నారు. ప్రతి ఒక్కరూ సబ్సిడీ ద్వారా అందించే రుణాలు లబ్ది పొంది తక్కువ పెట్టుబడుతూ అధిక లాభాలు పొందే విధంగా వ్యవసాయం చేయాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి ఇటువంటి సమస్యలున్న అధికారులు దృష్టికి వెళ్లాలని వారు వినకపోతే నా దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి రాహుల్ మాట్లాడుతూ పోడు భూముల సమస్యలకు సంబంధించి 60 మంది గిరిజన రైతులకు 218 ఎకరాలు అర్హులైన వారికి అందించామని, విద్యుత్తు వాటర్ లో తప్పకుండా ఏర్పాటు చేస్తామన్నారు. పంటలు వేసే విధానంలో కూడా మార్పులు చేసుకోవాలని, కొత్తగా పోడు పట్టాలు ఎవరు కొట్టకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ ట్రస్ట్ చైర్మన్ జలగం ప్రసాదరావు, ఆర్డీవో మధుసూదన్, డి ఎఫ్ ఓ కృష్ణ గౌడ్, ఎస్పిఎం పిటిసిఎల్ మహేందర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మణెమ్మ ,సున్నం రాంబాబు, తహసిల్దార్ పుల్లారావు, ఎంపీడీవో రేవతి, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# వడదెబ్బతో... జర జాగ్రత్త

- భద్రాద్రి లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ప్రజలను అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్య ఆరోగ్య శాఖ.

**భద్రాచలం , మార్చి 17, ప్రజాజ్యోతి :** భద్రాచలం లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా 38 డిగ్రీల నుంచి 42 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదు కావడం పరిస్థితి తీవ్రత కు అద్దం పడుతోంది. ఈ వేసవి సీజన్లో సాధారణ ఉష్ణోగ్రతల కంటే దాదాపు మూడు నుంచి ఆరు డిగ్రీల వరకూ అధికంగా నమోదు అవుతు న్నట్లు వాతావరణ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దీంతో వృద్ధులు, చిన్నారులు, మహిళలు ఎక్కువగా వడదెబ్బకు గుర య్యే అవకాశాలున్నాయి. వారం రోజులుగా ఎండలో బయటకు వెళ్లవద్దని సూచి స్తున్న వైద్య అధికారులు, సిబ్బంది ఎండ వేడిమి తీవ్రత ఎక్కువైంది. ప్రజలు వడదెబ్బ బారిన పడకుం డా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధి కారులు విస్తృతంగా ప్రచారం నిర్వహి స్తున్నారు. నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ముందస్తు జాగ్రత్తలను వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

## వడ దెబ్బ లక్షణాలు

శరీరంలో నీటి శాతం లోపిస్తుంది. శరీర ఉష్ణోగ్రత బాగా పెరుగుతుంది. వడదెబ్బ ప్రభావం ఎక్కువగా ఉంటే వాంతులు, విరేచనాలు ఏర్పడు తాయి. దా హం ఎక్కువగా ఉంటుంది. తల తిరగడం, మతి కో ల్పోవడం వంటి లక్షణాలు కనిపి స్తాయి. గుండె ల య తప్పుతుంది. ఈ పరిస్థితిని తట్టుకోలేకపోతే మర ణాలు కూడా సంభవిస్తాయని వైద్యులు అంటున్నారు.

## పాటించాల్సిన జాగ్రత్తలు

వడదెబ్బకు గురయినప్పుడు శరీరాన్ని వేగంగా చల్ల బరిచే ప్రయత్నం చేయాలి. వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని ప్రదేశంలోకి తీసుకెళ్లాలి. దుస్తులను వదు లుగా చేసి తడి గుడ్డతో ఒళ్లంతా తుడవాలి. రోగికి తగినంత గాలి ఆడేటట్లు చేయాలి. రోజుకు ఐదు, ఆరు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలి. ఉప్పు కలి పిన ద్రవాలు లేదా ఓఆర్ఎస్ ద్రావణం త్రాగాలి. కా టన్ దుస్తులను ధరించాలి. నూనె పదార్థాల వాడకం తగ్గించాలి. కొబ్బరి బోండాం, మజ్జిగ తాగడం మం చింది. సలాడ్స్, తాజా కాయగూరలు, ఫ్రూట్ జ్యూస్ లు తీసుకోవడం మంచిది. వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తలకు క్యాప్ పెట్టుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా కూలింగ్ అద్దాలు పెట్టుకోవాలి.

## ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**డాక్టర్ ముదిగొండ రామకృష్ణ ,**
**ఏరియా సూపరింటెండెంట్ ,భద్రాచలం**



వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రతినిత్యం వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. వడదెబ్బ తగిలిన వారిని గుర్తించిన వారు వెంటనే 108కు సమాచారం అందించాలి. అంగన్వాడీ కేంద్రాల్లో, ఉపాధిహామీ పని ప్రాంతాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నాం. అవసరమున్న వారు సంబంధిత సమీప కేంద్రాల్లో ఉచితంగా పొందవచ్చు.

# దివ్యాంగులకు యూడీఐడీ స్మార్ట్ కార్డులు

- అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు
- వన్ నేషన్, వన్ డిసెబులిటీపై కేంద్రం కసరత్తు.




**భద్రాచలం , మార్చి17, ప్రజాజ్యోతి:** వన్ నేషన్ , వన్ డిసెబులిటీలో భాగంగా దేశంలోని వికలాంగులందరికీ ఒకే రకమైన కార్డులు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం యూడీఐడీ కార్డులను ప్రవేశ పెట్టింది. ప్రస్తుతం వైకల్య నిర్ధారణకు సదరం సర్టిఫికెట్ ఇస్తున్నారు. దానికి కూడా కాలపరిమితి ఉటుంది. ఈ సమస్యలేవి లేకుండా యూడీఐడీ (యూనిక్ డిసెబిలిటీ ఐడీ) సంబరును కేటాయించి. స్మార్టు కార్డులు జారీ చేయనున్నారు. ఇందుకు ప్రత్యేకంగా పోర్టల్ ను ప్రారంభించి దివ్యాంగులే నేరుగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. సమగ్ర వివరాలతో పాటు పాస్ పోర్ట్ సైజు ఫొటో, సంతకం లేదా ఆధార్ కార్డు తదితర గుర్తింపు కార్డులను పోర్టల్ లో అప్లోడ్ చేసి సదరం శిబిరం నిర్వహించే కేంద్రాల్లో దగ్గర ఉండే దానిని ఎంచుకోవాలి. అక్కడ ఏ రోజు సదరం నిర్వహిస్తారో మొబైల్ ఫోనుకు మెసేజ్ పంపిస్తారు. అక్కడికి వెళ్తే డాక్టర్లు వారి వైకల్యాన్ని నిర్ధారించి ఎంత శాతం ఉండనేది పోర్టల్లో నమోదు చేస్తారు. కొత్తవారితో పాటు ఇప్పటికే సదరం సర్టిఫికెట్ పొందిన వారికి కూడా స్మార్టు కార్డులు జారీ చేస్తారు. స్మార్ట్ కార్డుల కోసం మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకొని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరానికి హాజరు కావాల్సి ఉంటుంది. వివరాలన్నీ సరిగ్గా ఉన్నాయని డాక్టర్లు నిర్ధారించి స్మార్ట్ కార్డు మంజూరు చేస్తారు. డిజిటల్ సంతకంతో కూడిన స్మార్ట్ కార్డు పోస్టు ద్వారా దివ్యాంగుడి ఇంటి అడ్రస్ కు పంపిస్తారు. కార్డులో ఐడీ నంబరు, దివ్యాంగుడి పేరు, వైకల్యం రకం, ఎంతశాతం ఉంది అనే వివరాలు అందులో ఉంటాయి.

## కార్డుతో బహుళ ప్రయోజనాలు

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న యూడీఐడీ కార్డుతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయి. సదరం శిబిరంలో వికలాంగత్వం నిర్ధారణ అయిన తర్వాత అర్హులైన వారికి అధికారులు కార్డు మంజూరు చేస్తారు. ఈ కార్డు ఆధార్ లింక్ చేయబడి ఉండటంతో వికలాంగులకు కేంద్రం అందించే సంక్షేమ పథకాలు ఏ మేరకు అందుతున్నాయే పరిశీలించే అవకాశం ఉంటుంది. ఈ కార్డు బస్సులు, రైళ్ల టికెట్లపై రాయితీలు, పించన్ వంటి ప్రయోజనాలు పొందవచ్చు. దేశంలో ఎక్కడైనా ఈ కార్డుని ఉపయోగించుకోవచ్చు. వికలాంగుల సామాజిక, ఆర్థిక విషయాలు ఈ కార్డు ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుంది. వికలాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే అన్ని పథకాలకు యూడీఐడీ కార్డు కీలకంగా మారనుంది.

# ఆల్ఫా టెక్ టీషర్ట్స్, టోపీలు ఆవిష్కరణ




**ఇల్లందు, మార్చి 17, ప్రజాజ్యోతి :** ఆల్ఫాటెక్ లోగో తో ఉన్న టీ షర్ట్ లు, టోపీలను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే కాలంలో విద్యుత్ నియంత్రణకు ప్రత్యామ్నాయంగా సౌర విద్యుత్ ను ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు ఆల్ఫా టెక్ ఎనర్జీస్ అండ్ ఇన్ఫ్రా ఏజెన్సీ ముందడుగు వేసిందన్నారు. ఇల్లందులో ఉన్న ఎలక్ట్రీషన్ అండ్ ప్లంబర్స్ కు టీ షర్ట్స్, టోపీలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, సీనియర్ నాయకుడు మడుగు సాంబమూర్తి, గోచికొండ సత్యనారాయణ, కున్సోత్ రాము, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బొల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల వ్యవసాయానికి సౌకర్యాలు కల్పించాలి

- కొండరెడ్ల సంఘం అధ్యక్షులు ముర్ల రమేష్ డిమాండ్ .



భద్రాచలం టౌన్, మర్చి 17, ప్రజాజ్యోతి : ఆదివాసీ పోడు భూములకు సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలి. ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్తాపక అధ్యక్షులు ముర్ల రమేష్ డిమండ్ చేసారు . సోమవారం మీడడియాకు విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ అన్ని రంగాలతో దేశం అభివృద్ధి చెందుతుంది అని చెప్పుకునే ప్రభుత్వాలు ఆదివాసుల అభివృద్ధి లో చిత్తశుద్ధి చూపించటం లేదని విమర్శించారు . వ్యవసాయ ఆధారిత దేశంలో ఆదివాసుల వ్యవసాయరంగంలో వెనుకపడే ఉన్నారని అందుకు ఆదివాసులు భూములకు సాగునీరు విద్యుత్ సౌకర్యం కల్పించక పోవటమే ప్రధాన కారణం అన్నారు . కేవలం వర్ష ఆదారిత పంటలే పండిస్తూ ఆర్థిక అభివృద్ధి సాధించలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు . ఆదివాసులు భూములకు సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించడం ద్వారా సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలు పండించే అవకాశం ఉం టుందని తద్వారా ఆదివాసుల వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందటంతోపాటు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు . ఇప్పటికయినా ప్రభుత్వాలు ఆదివాసుల భూములకు సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పిం చటంలో ముందుకు రావాలని కోరారు . ఈ కార్యక్రమంలో మురళి కృష్ణ , రాముడు దుర్గరావు , ముత్యాలు , వెంకటేశ్వరరావు , లక్ష్మణుడు పాల్గొన్నారు .

## ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేత

- మార్చ్19 ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి



టేకులపల్లి, మార్చి17, ప్రజాజ్యోతి : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని టేకులపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి ఎమ్మార్వో నాగభవానికి సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ లో భాగమైన 18000 ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని రాష్ట్ర బడ్జెట్లో ఆశ రంగానికి నిధులు పెంచాలని ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆషాలకు ప్రమోషన్ కల్పించాలని డిసెంబర్ 10న శాఖ కమిషనర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆదివారం పండగలకు సెలవుల ఉత్తరువు జారీ చేయాలని ఏఎన్సీ , పీఎన్సీ తదితర టార్గెట్లు రద్దు చేయాలని వారు అన్నారు. ప్రతి ఒక్క ఆశ వర్కర్లకు 50లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు పారితోషికంలో సగం పెన్షన్ ఇవ్వాలని గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని ఆశాలకు పూనం క్లాత్ తో కూడిన యూనిఫామ్ ఇవ్వాలని డిమాడ్ చేశారు. 2021 జూలై నుండి ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ చెల్లించాలని, 2022 ,23, 24 సంవత్సరాల లెప్రసీ సర్వే పెండింగ్ అలవెన్సులు చెల్లించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశాలకు రెస్ట్ ఏర్పాటు చేయాలని, ఆశాల పని భారం తగ్గించాలని, పనులు చేయించకూడదని ఆశలకు డ్యూటీలు వేసే సందర్భంలో వెహికిల్ తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం సులానగర్ పీహెచ్సీ డాక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ మార్చి 19 న కలెక్టరేట్ ధర్నా ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగతాయారు, జి.లక్ష్మీ, సారమ్మ ,రమ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మీ అభివృద్ధి ధ్యేయంగా అధికారులు పనిచేస్తున్నారు

- ఆదివాసి గిరిజన కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- విద్యార్థినీ, విద్యార్థులు పై చదువులు చదివేందుకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తాం
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్
- చదువుకున్న యువతీ యువకులకు జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- కొండరెడ్ల కుటుంబాల సంక్షేమం కోసం పనిచేస్తున్నాం
- బి. రాహుల్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి.





అశ్వారావుపేట, మార్చి 17, ప్రజాజ్యోతి: ఆదివాసి గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా అధికారులు పనిచేస్తున్నారని, మారుమూల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజన కుటుంబాలు సేవ దృక్పథంతో పనిచేస్తున్న అధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ తో కలిసి ఆయన గిరిజనులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ రెడ్ల గిరిజన కుటుంబాలు బాహ్య ప్రపంచానికి దూరంగా అటవీ ప్రాంతంలో జీవిస్తున్నారని, వారు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు ప్రతి విషయంలో అండగా ఉంటామన్నారు. 100% సబ్సిడీతో వారికి కావాల్సిన రుణాలు అందించడంతోపాటు చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత చదువులు చదివేందుకు ఆర్థిక వెసులబాటు కల్పిస్తామన్నారు. కొండరెడ్ల గిరిజనుల సంక్షేమం కోసం ఐటిడిఏ ద్వారా ప్రవేశపెట్టే పథకాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు.

### చదువుకున్న యువతీ యువకులకు జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం: కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొండరెడ్ల కుటుంబాల్లోనే నిరుద్యోగ యువతీ యువకుల కొరకు ప్రత్యేకంగా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత మేము తీసుకుంటామని, అందుకు అనుగుణంగా ఆదివాసీ యువతీ, యువకులు కుడా గ్రామం వదిలి ఉద్యోగాలు చేసేందుకు సిద్ధమై పట్టణ ప్రాంతాలకు వెళ్లి కొత్త విషయాలు తెలుసుకోవాలన్నారు. తిరుమల గుంపు గ్రామంలోని కొండరెడ్ల గిరిజనులకు అవసరమైన మౌలిక సదుపాయాలైన ఇళ్ల నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైనేజీలను తప్పనిసరిగా కల్పిస్తామని హామీ ఇచ్చారు.

### కొండరెడ్ల కుటుంబాల సంక్షేమం కోసం పనిచేస్తున్నాం: బి రాహుల్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి

మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజన కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో 7 కొండ రెడ్ల గిరిజన గ్రామాలలోని కుటుంబాలకు ప్రత్యేక సభలు నిర్వహించి ఇంటింటి సర్వే ద్వారా పీఎం జన్మన్ పథకంలో భాగంగా బ్యాంకు ఖాతాలు, ఆధార్ కార్డు ,జీవిత భీమా పాలసీకి సంబంధించిన కార్డులు ,ఆరోగ్యశ్రీ కార్డులు అందరికీ అందించామన్నారు. ఖమ్మం, కొత్తగూడెంలో కొండ రెడ్ల కుటుంబాలలోని పిల్లలకు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు నడుస్తున్నాయని, పివిటీ జీ పిల్లలకు అవకాశం ఇవ్వటం జరుగుతుందన్నారు. కొండరెడ్ల గిరిజనుల పిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు అన్ని ఖర్చులు ఐటిడిఏ భరిస్తుందని, వారు ఉన్నత చదువులుపై దృష్టి పెట్టాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ట్రైకార్ ద్వారా రుణాలు అందచేస్తున్నామని, కొండ రెడ్ల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి , జేవిఆర్ ట్రస్ట్ చైర్మన్ జలగం ప్రసాద్ రావు, ఆర్డిఓ మధుసూదన్, డిఎఫ్ఓ కృష్ణ గౌడ్ , ఎంపీడీసీసీఎల్ మహేందర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మణెమ్మ, ఏవో సున్నం రాంబాబు , డిఈ బాపనయ్య పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటు తో మృతి చెందిన కొమరం నరసింహారావు

- మీ హఠాత్ మరణం ఆదివాసీలకు తీరని లోటు



ఆళ్ళపల్లి, మార్చి17, ప్రజాజ్యోతి : ఆళ్ళపల్లి మండల పరిధి లో మర్కోడు గ్రామ పంచాయి తిక, జిన్నెలగూడెం గ్రామానికి చెందిన కొమరం నర్సింహా రావు దొర, ఆదివాసి నాయకుడు ఆదివారం తెల్లవారు జామున గుండె పోటుతో మరణిం చటం చాలా బాధ కర మైన సంఘటన ఆయన లేని లోటు ఆదివాసి ఉద్యమానికి తీరని లోటు అని టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ.రాంబాబు అన్నారు. ఎంతో ఆప్యాయంగా పలుక రించే, నీ చిరునవ్వు లేదనే ఊహే చాలా బాధగా ఉందన్నారు. వారి ఆత్మ కు శాం తి చేకూరాలని సంతాపం తెలియ చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సా నుభూతి తెలిపారు. అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమము లో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంత రావు, మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామనర్సయ్య, ఆదివాసీ ఐక్య కార్యాచరణ మండల అధ్యక్షులు పాయం రమేష్, వివిధ పార్టీల నాయకులు, ఆదివాసీ ఉద్యోగస్తులు కొమరం రాంబాబు, పాయం పురుషోత్తం, మాజీ సర్పంచ్ శంకర్ బాబు, తాళ్ళ పల్లి, వెంకన్న, గోగ్గల.వెంకటేశ్వర్లు, రామ నాధం, కొమరం వెంకన్న, వెంకట కృష్ణ, భాస్కర్, గ్రామ పెద్దలు, బంధువులు, స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిడబ్ల్యుడి ఈఆర్ఎస్ స్కీం లో లబ్ధిదారులు ఎంపిక

టేకులపల్లి, మార్చి 17,ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితిష్ వి. పటేల్ ఆదేశానుసారం సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పిడబ్ల్యుడి, ఈ ఆర్ఎస్ స్కీం లో లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం నిర్వహిం చారు. టేకులపల్లి మండలంలో 136 లబ్ది దారులు ఈఆర్ఎస్ అప్లికేషన్ లు పెట్టారు. వారిలో 90-100% వికలాంగులు ఉన్న 15 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. కమిటి వారు సోమవారం 15 మంది లబ్ధిదారులను ఇంటర్వ్యూ చేసి ముగ్గురి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ లిస్ట్ ఎస్బిఐ టేకులపల్లి బ్యాంకు వారికీ పంపబడును అని వారు తెలిపారు. తదుపరి జిల్లా కలెక్టర్ కి తగు ప్రతిపాదనల అప్రూవల్ కోసం జిల్లా కలెక్టర్ కి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కమిటీలో ఐసిడిఎస్ సిడిపిఓ కె ఎం తార, ఎంపీఓ జేఎల్. గాంధీ, ఏటీఎం జి. రవి, ఐసిడిఎస్ సూపర్వై జర్-1 నిర్మల, ఐసిడిఎస్ సూపర్వైజర్-2 యశోదమ్మ, డిజేబుల్ డిపార్ట్మెంట్ ఎండి. ఖలీద బేగం, ఎంపీడీవో ఆఫ్ సూపర్నెంట్ ఎస్. శ్రీనివాసరావు హాజరయ్యారు.



# ఆభరణాలు ఎత్తుకెళ్లిన దొంగలు అరెస్ట్

- 64 గ్రాముల బంగారాన్ని రికవరీ చేసిన భద్రాచలం పోలీసులు.



**భద్రాచలం, మార్చి 17, ప్రజాజ్యోతి :** ఈ నెల 9వ తేదీన ఇందిరా మార్కెట్లో ఒక మహిళ మెడలోంచి దొంగలు ఎత్తుకెళ్లిన 64 గ్రాముల బంగారాన్ని భద్రాచలం పోలీసులు సోమవారం రికవరీ చేశారు. కేవలం 9 రోజుల్లోనే కేసును ఛేదించి, దొంగలను పట్టుకున్న సీఐ బి.రమేష్, ఎస్సై బి.రామకృష్ణ, కానిస్టేబుళ్లు రామారావు, లక్ష్మణ్, సతీస్, హోంగార్డు తిరుపతిలను ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ప్రశంసించా రు. ఈ మేరకు ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సీఐ ఆఫీసులో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఇందిరా మార్కెట్ ఏరియాలో కిరాణా కొట్టుకు ఈనెల 9వ తేదీ ఉదయం వచ్చిన దొంగలు వస్తువులు కొంటున్నట్లు నటించి ఒక్కసారిగా మహిళా మెడలోని నాను తాడు, నల్లపూసల గొలుసును లాక్కుని పారిపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఐ బి.రమేష్, ఎస్సై రామకృష్ణలతో రెండు బృందాలను ఏర్పాటు చేసి దొంగల వేట ప్రారంభించారు. ఈ క్రమంలోనే భద్రాచలం గోదావరి బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బైక్ పై వచ్చిన ఇద్దరు యువకులు పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నారు. వారిని విచారించగా మొత్తం ముగ్గురు యువకులు ఈ దొంగతనానికి పాల్పడినట్లు తేలింది. ముగ్గురిని అరెస్ట్ చేసి , వారి నుంచి 64 గ్రాముల విలువ చేసే నాను తాడు, నల్లపూసల గొలుసులను, బైక్, మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు.

## ట్యాంకర్ వద్ద ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

- పాతర్లగడ్డలో తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు.



**టేకులపల్లి,మార్చి 17, ప్రజాజ్యోతి :** వేసవి కాలం ప్రారంభంలోనే బావులు ఎండిపోయి బోర్లలో నీళ్లులేక, మిషన్ భగీరథ నీళ్లు రాక ఇబ్బంది పడుతున్న ఆదివాసి గిరిజన ప్రాంతాలు ఖాళీ బిందెలతో సోమవారం ఉదయం నిరసన తెలియజేశారు. టేకులపల్లి మండలం రామచంద్రుని పేట గ్రామపంచాయితీ పరిధి పాతర్లగడ్డ గ్రామంలో గత నెల రోజులుగా తాగునీరు లేక నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలు సోమవారం పంచాయితీ వాటర్ ట్యాంకర్కు డీజిల్ ఖర్చులను గ్రామస్తులు వేసుకొని ట్యాంకర్ ద్వారా నీళ్లు తెప్పించుకోటున్నాము అని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత నెల రోజులుగా బోర్లలో నీళ్లు రాక, బావులు ఎండిపోయిన క్రమంలో మిషన్ భగీరథ నీళ్లు వస్తాయి అని అనుకున్నాము కాని అవి కూడా రాకపోవడంతో తాగునీళ్లకు గ్రామస్తులం తీవ్ర ఇబ్బందు లకు గురవుతున్నామని వారు తెలిపారు. గ్రామస్తులందరూ కలసి డబ్బులు వసూలు చేసి పంచాయితీ ట్యాంకర్ ద్వారా నీళ్ళు తెప్పించుకుంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు. దీనిపై ఉన్నత అధికారులు దృష్టిసారించాలని కోరా రు. రానున్నది ఎండాకాలం మరి ఇంకా ఎక్కువ ఇబ్బంది పడతామని మా ఇబ్బందులను అర్థం చేసుకొని తాగునీటి సమస్య తీర్చాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**టేకులపల్లి, మార్చి 17,ప్రజాజ్యోతి:** బొమ్మనపల్లి సబ్ స్టేషన్, కోయగూడెం సబ్ స్టేషన్ ప్రస్తుతం ఉన్న గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, అదేవిధంగా కోయగూడం సబ్ స్టేషన్ పరిధిలోని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బొమ్మనపల్లి ఎఈ బుజ్జి కన్నయ్య తెలిపారు. 33/11కేవీ సబ్ స్టేషన్ లలో మరమ్మత్తుల నిమిత్తం, విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. కావున వినియోగ దారులందరూ విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ బుజ్జి కన్నయ్య కోరారు.

## రామాలయంలో సుదర్శన హోమం







**భద్రాచలం, మార్చి 17, ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి సోమవారం సుదర్శన హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని యాగశాలలో విశ్వకేసన పూజ, పుణ్యహావచన, యోక్తదారణ తదితర పూజలు నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యానం వైభవంగా జరిగింది. విశ్వకేసన పూజ, పుణ్యహావచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

## చురుగ్గా సాగుతున్న శ్రీరామనవమి పనులు





**భద్రాచలం, మార్చి 17, ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాల పనులు వేగంగా సాగుతున్నాయి. సోమవారం నుంచి కరకట్ట పరిసరాల్లో ఉన్న బాపు రామాయణ విగ్రహాలకు రంగులు వేసే పనులు కొనసాగుతున్నాయి. అలాగే పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేయనున్న స్వాగత ద్వారాల ఏర్పాటు పనులు వేగంగా సాగుతున్నాయి. అదేవిధంగా రామాలయంలో రంగులు వేసే పనులు మొదలుయ్యాయి. దేవస్థానం ఇంజనీరింగు విభాగం ఆధ్వర్యంలో రూ.90 లక్షలతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పనులు కొనసాగుతున్నాయి. అలాగే కల్యాణ మండపం ఆవరణలో షెడ్ల నిర్మాణ పనులను ఇప్పటికే నిలిపివేయడంతో తాత్కాలిక మరమ్మత్తుల అనంతరం సెక్టార్ల పనులు మొదలుపెట్టనున్నారు. రామాలయం పరిసరాల్లో పెండాల్స్, షామియానాల ఏర్పాటుకు పనులు కొనసాగుతున్నాయి.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**టేకులపల్లి, మార్చి 17, ప్రజాజ్యోతి :** మద్రాస్ తండ గ్రామనికి చెందిన బాదవత్ చిన్న లక్ష్మ, తండ్రి దేవ్జ్య (60 )అనే వ్యక్తి గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య ఘటన మండలంలోని మద్రాస్ తండలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాదవత్ చిన్న లక్ష్మ భార్య 4 సంవత్సరాల క్రితం మరణించడంతో అప్పటి నుండి మనస్థాపానికి గురై తనలో తాను కుమాలిపోతూ జీవితంపై విరక్తి చెంది ఆదివారం రాత్రి తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న గుర్తు తెలియని పురుగుల మందు తాగి చనిపోయినట్లు సోమవారం మృతిడి కుమారుడు బాదావత్ కిషన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎస్ లెనిన్

- పాల్వంచ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక.







**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 17, ప్రజాజ్యోతి :** పాల్వంచ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మాజీ అధ్యక్షులు వేముల కొండలరావు, ఎన్నికల అధికారి నరసింహ కుమార్ , సీనియర్ జర్నలిస్టు ఎండి జైనుల్లా బుద్దిన్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఆంధ్రజ్యోతి రూరల్ విలేకరి అనుముల గుర్తి అబ్బు రామ్, ప్రధాన కార్యదర్శిగా ఆంధ్రజ్యోతి విలేకరి సంగీతం లెనిన్, కోశాధికారిగా ప్రజాజ్యోతి విలేకరి గాడేపల్లి వీరభద్రంలు ఎన్నికయ్యారు. అదేవి ధంగా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా మొరంపల్లి జగదీష్, సహాయ కార్యదర్శిగా ధార శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన అధ్యక్షులు అబ్బు రామ్, ప్రధాన కార్యదర్శి లెనిన్, కోశాధికారి వీరభద్రం లు మాట్లాడుతూ జిల్లాలో విలేకరులు ఎదుర్కొన్న సమస్యలను అందరి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రధానం గా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, ఇతర సమస్యల ను ప్రతి ఒక్క జర్నలిస్టుకి చేరే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవి ధంగా మరి కొంతమంది నూతన ప్రెస్ క్లబ్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉండగా రెండు రోజుల్లో మిగతా సభ్యులను కూడా ఎన్నుకుంటామన్నారు . తమను ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి ఎన్నుకున్న తోటి పాత్రికే మిత్రులకు అందరికీ ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎస్కే, సుభాని, చంద్ర నరసింహారావు, రాళ్ల బండి కృష్ణ మూర్తి, తోట రామకృష్ణ, వివిధ పత్రికలకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రా నిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు, పరీక్షలకు ఉపయోగపడే మెటీరియల్ అందజేత



**టేకులపల్లి, మార్చి 17, ప్రజాజ్యోతి :** టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ఎంఈఓ అజ్మీరా జగన్ ముఖ్య అతిథిగా హాజరైనారు... పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు పరీక్షలలో తీసుకోవలసిన జాగ్రత్తలు అవగాహన కల్పించారు.. విద్యార్థులు తమ జ్ఞాపకాలను తలచుకొంటూ తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పలు సూచనలు చేశారు.. ప్రభుత్వ జూనియర్ కళాశాల టేకులపల్లి ప్రిన్సిపాల్ బి. సులోచన రాణి విద్యార్ధులకు ప్యాడ్లు పరీక్ష లకు ఉపయోగపడే మెటీరియల్ అందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కళా నృత్యాలు అద్భుతంగా ఉన్నాయి. సీనియర్ అధ్యాపకులు కె. బసవమ్మ , బి. నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, ఉపాధ్యాయులు , తల్లితం డ్రులు పాల్గొన్నారు.

# గౌతమి స్వర్ణనంది అవార్డులు అందుకున్న ఇల్లందు వాసులు










**ఇల్లందు, మార్చి 17, ప్రజాజ్యోతి:** విశ్వవిఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ, కేఎన్డి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందించిన వారికి హైదరాబాదులోని త్యాగరాయ గాన సభ మెయిన్ హాల్ చిక్కడపల్లిలో సోమవారం ఉగాది పురస్కారాలు 2025లలో భాగంగా తమ తమ రంగాల్లో విశిష్ట సేవలందించినందుకు జాతీయస్థాయి గౌతమి నంది అవార్డును ఇల్లందువాసులు శివశక్తి దండ సారయ్య (సారిక), డాన్స్ మాస్టర్ కడారి వెంకటేష్, లాయర్ కీర్తి కార్తిక్ లకు నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డును అందుకున్న ఇల్లందు వాసులు దండు సారయ్య (సారయ్య), కడారి వెంకటేష్, కీర్తి కార్తిక్ మాట్లాడుతూ తాము చేసిన సేవలను గుర్తించి గౌతమీ స్వర్ణ నంది అవార్డును అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దైవజ్ఞ శర్మ, కేఎన్డి సంస్థ అధ్యక్షులు కోటేశ్వరమ్మ, కార్యదర్శి ఎస్వీఆర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందేలా యూనిట్ అధికారులు చర్యలు తీసుకోవాలి

- ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు .



**భద్రాచలం, మార్చి 17, ప్రజాజ్యోతి :** గిరిజన దర్బార్ లో ఆర్జీలు పెట్టుకునే ప్రతి దరఖాస్తుదారునికి ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అదే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజు అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గిరిజన దర్బార్ లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అధికారిక పనులపై వెళ్లినందున వివిధ ఆదివాసీ గిరిజన గ్రామాల నుంచి వచ్చిన ఆర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అదేవిధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎక్కువశాతం దరఖాస్తులు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు మత్స్యకార సొసైటీ అనుమతి కోసం వ్యవసాయంకు సంబంధించిన కరెంటు, బోరు, మోటారు కోసం వ్యక్తిగత రుణాలు ఇప్పించేందుకు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓసీ రవీంద్రనాథ్, ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, ఈఈ చంద్రశేఖర్, ఎస్వో బాస్కర్, పీవీటీజీ మణిద్, ఎస్ఓసీ ఉదయ్ కుమార్ , మేనేజరు ఆదినారాయణ పాల్గొన్నారు.

# నాపై భూకబ్జా నిరాధారమైన ఆరోపణ ముక్తార్ హుస్సేన్



**ఆళ్ళపల్లి, మార్చి17, ప్రజాజ్యోతి :** ఆళ్ళపల్లి మండల కేంద్రం లో ముక్తార్ హుస్సేన్ అను నా పై భూకబ్జా ఆరోపణ చేస్తున్నారని దీనిలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ దీనికి సంబంధించి 1985 లో ఖాదర్ ఖాన్ భార్య వహీదున్నిస్సా 8 గుంటల 24 గజాల భూమిని బూరుగడ్డ నరసమ్మ వైఫ్ ఆఫ్ రాములు దగ్గర కొనుగోలు చేయడం జరిగిందని, అదే భూమిని వహీదునిసా తన ఇద్దరు కుమార్తెలకు చేరొక నాలుగు గంటలు చొప్పున పంచి ఇవ్వడం జరిగిందన్నారు. కుమార్తె కొడుకు సయ్యద్ రఫీకి నాలుగు గుంటలు రాసి ఇవ్వగా రెండో కుమార్తె భర్త అయినటువంటి పటాన్ పాషాకు నాలుగు గుంటల స్థలాన్ని రాసి ఇవ్వడం జరిగింది. అట్టి సర్వే నెంబరు 290 / 1 పటాన్ పాషాకు సంబంధించిన భూమిని కొనుగోలు చేయడం జరిగిందని, అట్టి భూమి విషయమై సంబంధిత అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి ల్యాండ్ కు సంబంధించిన మ్యాప్ ను కూడా ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ భూమి కి సంబంధించి గ్రామపంచాయతీలో ప్రతి సంవత్సరం ఇంటి పన్ను కట్టుకోవడం కాకుండా విద్యుత్ శాఖ వారు విద్యుత్ మీటర్ అమర్చారని ఆరోపణదారుడు ముక్తార్ హుస్సేన్ తెలిపారు. 1/70 యాక్ట్ ఉన్న భూమికి పట్టా ఎలా వస్తుందని, రోడ్డు ను ఆక్రమించారని చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని, నా ఆరోగ్య సమస్యల రీత్యా ఆ భూమిని ఓ గిరిజనరాలుకి అప్పజెప్పడం జరిగిందని, ఇప్పటి కైనా అధికారులు నా దగ్గర ఉన్న ఆధారాలు తప్పని నిరూపిస్తే ఎట్టి చట్టపరమైన చర్య కైనా సిద్ధమని అన్నారు. రోడ్డును కబ్జా చేసిన వారే నా పై ఆరోపణ చేయటం సరైంది కాదని అన్నారు. భూ కబ్జా చేశారనే ఆరోపణలు మానుకోవాలని తెలిపారు.

# 10వసారి అరుదైన ఓ నెగిటివ్ బ్లడ్ రక్తదానం

- మానవత్వాన్ని చాటిన బండారి సతీష్



**భద్రాచలం, మార్చి 17, ప్రజాజ్యోతి :** కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో కొత్తగూడెం పట్టణంకు చెందిన మహిళ కె. జయలక్ష్మి తీవ్రమైన జ్వరంతో బాధపడుతూ రక్త కణాల సంఖ్య పడిపోవడంతో వైద్యులు ఎమర్జెన్సీగా రక్తం ఎక్కించాలని సూచించారు. మహిళ బ్లడ్ గ్రూపు అరుదైన ఓ నెగిటివ్ కావడంతో బ్లడ్ దొరకక ఇబ్బంది పడుతున్న పరిస్థితి మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్టు దృష్టికి రావడంతో ఎండ తీవ్రతను సైతం లెక్క చేయకుండా వెంటనే స్పందించి చారిటబుల్ ట్రస్టు సభ్యులు కొత్తగూడెం ఫైర్ డిపార్టుమెంటు ఉద్యోగి బండారి సతీష్ ద్వారా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకులో అరుదైన ఓ నెగిటివ్ బ్లడ్ ను పదోసారి రక్తదానం చేసి ప్రాణపాయ స్థితిలో ఉన్న మహిళను ఆదుకున్నారు. ఈ సందర్భంగగా అడగానే స్పందించి ముందుకు వచ్చి రక్తదానం చేసిన దాతను వైద్యులు అభినందించారు.

# ఐ సి డి ఎస్ ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ పథకాన్ని రద్దు చేయాలి

- అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీల నిరసన దీక్ష




**చర్ల, మార్చి 17, ప్రజా జ్యోతి :** ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ పథకాన్ని రద్దు చేయాలని ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి అంగన్వాడీ టీచర్స్ కు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం విజయశీల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్వాడీలకు ఇస్తానన్న 18000 ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చర్ల బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన నిరసన దీక్షను సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలను ఉద్దేశించి మచ్చ రామారావు, పాయం రాధాకుమారి, ఎం విజయశీల మాట్లాడుతూ ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని కాగ్ నివేదిక,జాతీయఅంతర్జాతీయ సంస్థలు చెబుతున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోవట్లేదని పైగా ఐసిడిఏస్ ను నిర్వీర్యం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని అందులో భాగంగా నే పి.ఎం శ్రీ పథకాన్ని మొబైల్ సెంటర్స్ ను నూతన జాతీయ విద్యా విధానాలను తీసుకొస్తున్నారని. తక్షణమే ఈ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తూ నిర్ణయం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఐసిడిఎస్ కు బడ్జెట్ కేటాయింపులు చేయాలని అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చెల్లించాలని పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీ ప్రకారం 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని ప్రమోషన్ పొందిన టీచర్స్ కు పూర్తి జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చంద్రయ్య మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి పొడుపుగంటి సమ్మక్క గణేష్ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ మండల అధ్యక్షుడుసి ఐ టి యు మండల నాయకులు పామారు బాలాజీ అంగన్వాడి యూనియన్ నాయకులు నాగమణి, సావిత్రి, స్వరూప, త్రివేణి, చిలకమ్మా, కమల, మనోహర్, జయసుధ, నాగమణి తదితరులతోపాటు పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్లు , ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడతా

- పెదవాగు ప్రాజెక్టు సమస్య పరిష్కారానికి కృషి చేస్తా
- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు... జాటోత్ హుస్సేన్ నాయక్ ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు





**అశ్వారావుపేట, మార్చి 17, ప్రజాజ్యోతి:** పెదవాగు ప్రాజెక్టు సమ స్య పరిష్కారానికి రెండు రాష్ట్రాల ము ఖ్యమంత్రులతో మాట్లాడతానని, 18 ఎకరాల ఆయికట్టు కలిగిన ఈ ప్రాజె క్టు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. మండలంలో భారీ వర్షాల వరదలకు కొట్టుకుపోయిన పెదవాగు ప్రాజెక్టు కట్టను ప్రాంతాన్ని ఆయన సోమవారం సాయంత్రం పరిశీలిం చారు కట్ట తెగటానికి గల కారణా లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రాష్ట్రాల సమస్య గా మారిన పెదవాగు ప్రాజెక్టు విష యంపై రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేసి ఢిల్లీ పిలి పించుకొని అవసరమైన చర్యలు తీసుకుంటానన్నారు. కేంద్రం ప్రభు త్వ సహకారంతో ఈ ప్రాజెక్టు నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. ప్రాజెక్టు లోపల ఉన్న మట్టిని రైతులు పొలాలకు తోలుకుంటానంటే అనుమతులు ఇవ్వాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. తెలంగాణ ను పాలకులు అప్పులు కుప్పగా మార్చారని ఉచిత హామీల పేరుతో అధికారమే పరమావధిగా గతంలో, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన పార్టీలు వ్యవహరించాయన్నారు. మాజీమంత్రి, జేవిఆర్ ట్రస్ట్ చైర్మన్ జలగం ప్రసాదరావు మాట్లాడుతూ రెండు రాష్ట్రాల సమస్యగా మారిన పెదవాగు ప్రాజెక్టు కు పూర్వ వైభవం వచ్చేలా కృషి చేయాలని రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటిడిఏ పిఓ రాహుల్ పలువురు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మహిళలే నవసమాజ నిర్మాణ కర్తలు

- వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పలువురు మహిళలకు సన్మానం, కుట్టుమిషన్ల పంపిణీ
- వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు



**మణుగూరు, మార్చి 17, (ప్రజాజ్యోతి) :** మహిళలు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే మెరుగైన సమాజ నిర్మాణం కోసం సమయాన్ని వెచ్చించి లాభాపేక్ష లేకుండా సేవ చేయడం అభినందనీయమని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సాయినగర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో ఇరువురు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి, సమాజ సేవలో వివిధ రూపాల్లో లాభాపేక్ష లేకుండా సమాజానికి సేవలందిస్తున్న మహిళలను, ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, వాసవీక్లబ్ అధ్యక్షుడు శ్యామ్, అంజలిలతో కలిసి సన్మానించి జ్ఞాపికలు అందజేసి మాట్లాడారు. మహిళలే నవ సమాజ నిర్మాణ కర్తలని పిల్లలకు ఆది గురువు తల్లి అవుతుందని ఆమె నేర్పే విద్యాబుద్ధులతోనే గురువులు, లాయర్లు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు తయారవుతారని అలాంటి మహిళల సేవలు గుర్తించాల్సిన ఆవశ్యకతను గుర్తించి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సమాజసేవలో మమేకమవుతున్న పలువురు మహిళల సేవలను కీర్తిస్తూ నాగులజ్యోతి, చిత్తలూరి ఉమ, లంకా సూర్యకుమారి, పారుపల్లి పద్మజ, బంగారు సంధ్య, దేవులపల్లి సూర్యకుమారి, దోసపాటి స్వర్ణలను సన్మానించినట్లు తెలిపారు. అనంతరం మణుగూరు చెందిన శ్రావణ లక్ష్మి, లావణ్యలకు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ... వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మణుగూరులో సేవా కార్యక్రమాలు ఎన్నో చేపట్టారని, మణుగూరులో వాసవీ సురక్ష బస్టాండ్ నిర్మించడం, మణుగూరు ముంపునకి గురైన సందర్భంలోనూ వాసవీ క్లబ్ ఎన్నో విశేషమైన సేవలందించి మణుగూరు ప్రజలకు అండగా నిలిచింది అన్నారు. అలాంటి వాసవీ క్లబ్ కు వెన్నంటి ఉండి దాదాపు 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న దోసపాటి వేంకటేశ్వర రావు మణుగూరు వాస్తవ్యులు కావడం మణుగూరు ప్రజల అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వాసవీక్లబ్ అధ్యక్షుడు శ్యామ్, వనితా వైభవం అధ్యక్షురాలు బొగ్గవరపు అంజలి, జోన్ చైర్మన్ దొసపాటి స్వర్ణ, ఐపీసీ బండారు నర్సింహారావు, జిల్లా జాయింట్ సెక్రటరీ చిట్టూరి శేషుబాబు, జిల్లా పీ ఆర్ ఓ కడవెండి విశ్వనాథగుప్తా, మాజీ డిస్ట్రిక్ట్ జోన్ చైర్మన్ దింటకుర్తి బ్రహ్మయ్య, వర్తక సంఘం ఉపాధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు, దోసపాటి ధర్మారావు, కంకటాల సాయి కుమార్, సముద్రాల కృష్ణమూర్తి, సుగ్గల ఇందుమతి, కొత్తా ఇందుమతి, కేసా రాజేంద్రప్రసాద్, చిత్తలూరి రమేష్, మురహరి, సుగ్గల సూర్యం, వడియాల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# తొమ్మిది లీటర్ల నాటుసార పట్టివేత

**బూర్గంపహాడ్ మార్చి 17,(ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్సై గౌతమ్ తమ బృందం తో కలిసి బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర,సారపాక, అంజనాపురం,నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామాల్లో నాటు సారా తయారీ విక్రయాలు చేసే వారిపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో పలు గ్రామాల్లో తొమ్మిది లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకుని తయారీ చేస్తున్న నలుగురిపై కేసు నమోదు చేశారు. ఈ దాడులలో ఎస్సై గౌతమ్ తో పాటు సిబ్బంది రామ కృష్ణ గౌడ్ హబీబ్, వెంకటనారాయణ సుమంత్ రమేష్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకోవాలి






**ఇల్లందు, మార్చి 17, ప్రజాజ్యోతి :** విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించేంత వరకు నిరంతరం కృషి చేయాలని సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ జి. సుధాకర్ సూచించారు. సోమవారం ఇల్లందు సింగరేణి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడికలపై దృష్టి సారించాలని కోరారు. పరీక్షా సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకొని పరీక్షా సమయానికి వారి సెంటర్ కి 20 నిమిషాలు ముందుగా వెళ్లాలని పేర్కొన్నారు. అనంతరం 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ జాయింట్ సెక్రటరీ యై. సునీల్ ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాస్, ఇంచార్జ్ స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.